క్లుప్తంగా

తపాలా సేవలు వినియోగించుకోవాలి



బచ్చన్నపేట : గ్రామీణ ప్రాంత ప్రజలు తమకు అందుబాటులో ఉన్న తపాలా కార్యాలయాల ద్వారా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పొదుపు పథకాలను వినియోగించుకోవాలని జనగామ సబ్ డివిజన్ ఏఎస్పీ రమాదేవి అన్నారు. గురువారం స్థానిక ఆర్ అండ్ బీ అతిథి గృహంలో సబ్ పోస్టు మాస్టర్ ఎలికట్ట నరేందర్ అధ్యక్షతన ప్రజలకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. పోస్టాఫీసు ద్వారా లభించే భద్రతతో కూడిన చిన్న మొత్తాల పొదుపు పథకాలు, తక్కువ రేటులో ఇన్సూరెన్స్ పథకాలను కార్మికులు, రైతులు, ఉద్యోగులు ఎవరైనా వినియోగించుకోవచ్చని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రఘురామకృష్ణ, చేర్యాల సబ్ పోస్ట్ మాస్టర్ కరికె ప్రసాద్ బాబు, సిబ్బంది మల్లారెడ్డి, భిక్షపతి, బ్రాంచ్ పోస్టు మాస్టర్ సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

పల్లెప్రగతి పనుల పరిశీలన



తరిగొప్పుల: మండలంలోని కొత్త తండా గ్రామపంచాయతీ పరిధిలో పల్లెప్రగతిలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులను జెడ్పీ సీఈఓ అనిల్‌కుమార్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా శ్మశాన వాటిక, సెగ్రిగేషన్ షెడ్, నర్సరీ సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీఓ ఆలేటి దేవేందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి కుమార్ పాల్గొన్నారు.

మహిళా రిజర్వేషన్ బిల్లు చరిత్రాత్మకం

కొడకండ్ల: మహిళలకు సాధికారత కల్పించే దిశగా కేంద్రం మహిళా రిజర్వేషన్ అంశంలో చిత్తశుద్ధిని చాటుకుందని బీజేపీ జిల్లా కార్యదర్శి మోడపల్లి సోమన్న అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మహిళల దశాబ్దాల కలను ప్రధాని మోదీ సాకారం చేశాడని, 33 శాతం మహిళా రిజర్వేషన్‌పై పీఎం సాహసోపేత నిర్ణయాన్ని తీసుకుని చట్టసభల్లో రిజర్వేషన్ కల్పిస్తూ రాజ్యాంగ సవరణ బిల్లును కొత్త పార్లమెంట్ భవనంలో మొదటగా ప్రవేశపెట్టడం చరిత్రాత్మకమన్నారు.

పశు వైద్యశిబిరం

తరిగొప్పుల: గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతంలో పశు సంపద కీలకమని సర్పంచ్ అమిరిశెట్టి వీరేందర్ అన్నారు. మండలంలోని అక్కరాజుపల్లిలో గురువారం నిర్వహించిన ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వీరేందర్ మాట్లాడారు. శిబిరంలో 73 పశువులకు చికిత్స చేశామని మండల పశు వైద్యాధికారిణి ప్రియాంక తెలిపారు. జయ్‌పాల్‌రెడ్డి, సిబ్బంది గోపాల మిత్రలు పాల్గొన్నారు.

పార్కింగ్ స్థలంగా పశువుల ఆస్పత్రి

స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్‌కేంద్రంలోని ప్రభుత్వ పశు వైద్యశాల ఆవరణ పార్కింగ్ స్థలంగా మారిందని, దాంతో ఆస్పత్రికి వచ్చే రైతులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం మండల అధ్యక్షుడు మేకల మల్లేశం తెలిపారు. ఘన్‌పూర్‌లో ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ స్థానిక పశువైద్యశాలను ఘన్‌పూర్ గ్రామ పంచాయతీ వారు తమ చెత్త బండ్లు, ఇతర వాహనాలను పెట్టేందుకు వినియోగిస్తుండగా పశువైద్యశాల పార్కింగ్‌స్థలంగా మారిందని ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో జీఎంపీఎస్ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

సామగ్రి అందజేత



కొడకండ్ల: మండలకేంద్రంలోని కస్తూరిబా పాఠశాలకు మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకుడు గంట రవీందర్ చేయూతనందించాడు. గ్యాస్‌స్టవ్, గ్రైండర్ మిక్సీ, క్యారం బోర్డులు, ఆట వస్తువులను గురువారం అందించాడు. తమ పాఠశాలకు ఎనలేని చేయూతనందిస్తూ అవసరమైన సామగ్రిని అందిస్తున్న రవీందర్‌కు ఇన్‌చార్జ్ ఎస్‌ఓ పేరం శారద కృతజ్ఞతలు తెలిపారు.

రిమాండ్

రఘునాథపల్లి: మండల కేంద్రానికి చెందిన మానుపాటి సంధ్యాకిరణ్ (28) మేడ్చల్ జిల్లా బండ్లగూడ తహసీల్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ ఈ నెల 14న రఘునాథపల్లిలో ఆత్మహత్య చేసుకున్న కేసులో భర్త, అత్త, మామలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై చాగర్ల రఘుపతి గురువారం తెలిపారు. భర్త శ్రీనివాస్, అత్తమామ అంజమ్మ, మల్లయ్య వేధింపులతోనే తన కూతురు ఆత్మహత్య చేసుకుందని మృతురాలి తండ్రి దేవరాయ యాదగిరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. గురువారం భర్త, అత్త, మామలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

గణనాథుడికి ప్రత్యేక పూజలు



జనగామ: శ్రీ లలితా పారాయణం చేస్తున్న మహిళలు



జనగామ: కూచిపూడి నృత్యం చేస్తున్న చిన్నారులు



చిల్పూరు: పూజల్లో పాల్గొన్న భక్తులు

జనగామ: పట్టణంలోని 27 వార్డు కూరగాయల మార్కెట్ రోడ్డులో యూత్ గణేష్ కమిటీ ఆధ్వర్యంలో వినాయక మండపంలో గురువారం శ్రీలలితా పారాయణం నిర్వహించారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పారాయణం చదివారు. అనంతరం స్వామికి పూజలు చేసి ఆశీస్సులు పొందారు. కాగా, బీరప్ప గడ్డ మండపంలో స్వామికి పూజలు పూర్తయిన తర్వాత రాత్రి చిన్నారుల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది.

చిల్పూరు: మండలంలోని మల్కాపూర్‌లో గురువారం ఆర్‌జే యూత్ ఆధ్వర్యంలో అర్చకులు చొల్లేటి రాజేశ్వరశర్మ వేద మంత్రాల నడుమ వినాయక మండపంలో భక్తులు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి టౌన్: పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో ప్రతిష్ఠించిన విఘ్నేశ్వరులను మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఉన్నారు.

నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

చిల్పూరు: ఎంతో భక్తిశ్రద్ధలతో వినాయకుడి విగ్రహాలను ప్రతిష్ఠించిన యూత్ సభ్యులు అదేవిధంగా నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించుకోవాలని చిల్పూరు గుట్ట ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు అన్నారు. మండల కేంద్రంలో కొమురెల్లి మల్లన్న యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన వినాయక మండపంలో గురువారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రూ. 5వేల నగదు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు చైర్మన్ శ్రీధర్‌రావును శాలువాతో సన్మానించారు. ఉద్దెమారి మల్లయ్య, విశాల్, వికాస్, రంజిత్, గణేష్, అజయ్, అఖిల్ పాల్గొన్నారు.

కొత్తవాడలో అన్నదానం

దేవరుప్పుల: మండల కేంద్రంలోని కొత్తవాడలో శ్రీ కృష్ణయాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేశ్ నవరాత్రోత్సవాల మండపం వద్ద పీఏసీఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.



జఫర్‌గఢ్‌లో ఆర్యవైశ్య సంఘం..



జనగామ కౌండిన్య కాలనీలో..



బచ్చన్నపేట పోచమ్మ ఆలయం వద్ద కొత్తపల్లి శ్రీనివాస్



జనగామ 14వ వార్డు ఎంఎం కాలనీలో గన్ను కార్తీక్



జనగామ ఓల్డ్ బీట్‌బజార్‌లో..

ఆలయాల అభివృద్ధికి కృషి



జఫర్‌గఢ్: మండలంలోని పాతురులోని పురాతన ఆలయాలైన రంగనాయక, గంటల గుడి అభివృద్ధికి కృషి చేస్తానని గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేశ్ అగర్వాల్ పేర్కొన్నారు. స్థానిక సర్పంచ్ బల్లెపు నర్సింగరావుతో కలిసి పురాతన ఆలయాలను ఆయన గురువారం సందర్శించి మాట్లాడారు. గోశాల ప్రతినిధి బానోత్ గణేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గో సంరక్షణకు పాటుపడాలి

స్టేషన్‌ఘన్‌పూర్: గోవుల సంరక్షణ కోసం ప్రతీ ఒక్కరూ బాధ్యతగా పాటుపడాలని మహేష్‌అగర్వాల్ అన్నారు. మండలంలోని విశ్వనాథపురం గ్రామంలో శివలింగం గోశాల సేవాసంఘం ఆధ్వర్యంలో 10 మంది రైతులకు గురువారం ఉచితంగా లేగదూడలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ గోఆధారిత వ్యవసాయం ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని, ప్రతీ ఒక్కరూ గోసంరక్షణకు పాటుపడుతూ గోఆధారిత వ్యవసాయం చేయాలన్నారు. సూపరింటెండెంట్ రోజా, శ్రీనివాస్, సర్పంచ్ మల్లేశం, శివలింగం గోశాల అధ్యక్షుడు యాకయ్య, కార్యదర్శి ఎం.కరణ్ పాల్గొన్నారు.

రాంచంద్రగూడేనికి బీటీ రోడ్డు మంజూరు



రఘునాథపల్లి: కడియం శ్రీహరికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఫతేషాపూర్ నాయకులు

రఘునాథపల్లి: మండలంలోని ఫతేషాపూర్ నుంచి రామచంద్రగూడెం మీదుగా దర్గాతండా బీటీ రోడ్డు నిర్మాణానికి రూ 2.80 కోట్లు మంజూరయ్యాయి. ఈ రహదారిపై వర్షాకాలంలో రాక పోకలు నిలిచి ఇబ్రహీంపూర్ మీదుగా అదనపు దూరంతో ప్రయాణిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రోడ్డు లేక పడుతున్న కష్టాలను ఫతేషాపూర్, రామచంద్రగూడెం గ్రామస్తులు ఎమ్మెల్సీ కడియం శ్రీహరి దృష్టికి తీసుకెళ్లారు. కడియం స్పందించి ప్రభుత్వం ద్వారా రూ 2.80 కోట్లు మంజూరు చేయించారు. గురువారం హనుమకొండలో కడియం నివాసంలో ఇరు గ్రామాలకు చెందిన నాయకులు కలిసి కృతజ్ఞతలు తెలిపి సత్కరించారు. అలాగే ఫతేషాపూర్‌లో మహిళా సంఘం భవనం, ఎస్సీ కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేయగా కడియం సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. కడియంను కలిసిన వారిలో మాజీ సర్పంచ్‌లు గాజులపాటి మహేందర్, అక్కినపల్లి సత్యనారాయణ, నాయకులు పయ్యావుల కుమార్, గాజులపాటి వీరోజి, మోరె మోహన్‌రావు, కాసం శ్యాంసుందర్ తదితరులు ఉన్నారు.

కడియం శ్రీహరిని కలిసిన పద్మశాలీలు

జఫర్‌గఢ్: మండల కేంద్రానికి చెందిన పద్మశాలీ కులస్తులు ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని హనుమకొండలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పద్మశాలి కులస్తులకు ప్రత్యేక కమ్యూనిటీ భవనం లేక ఇబ్బందులు పడుతున్నామని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీంతో సానుకూలంగా స్పందించి భవన నిర్మాణానికి రూ.20 లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.

సముద్రాల గ్రామస్తులు..

స్టేషన్‌ఘన్‌పూర్: సముద్రాల గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ ఇమ్మడి హరిప్రసాద్, మాజీ సర్పంచ్ తాటికొండ కుమారస్వామి ఆధ్వర్యంలో గ్రామస్తులు, బీఆర్‌ఎస్ కార్యకర్తలు హనుమకొండలో ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం గ్రామానికి చెందిన పలువురు వివిధ పార్టీల కార్యకర్తలు కడియం సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.

కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి



పాలకుర్తి టౌన్: నివాళులర్పిస్తున్న మంత్రి

పాలకుర్తి టౌన్/పాలకుర్తి: స్వాతంత్ర్య సమర యోధుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ మంత్రి కొండా బాపూజీ వర్ధంతిని గురువారం పాలకుర్తిలో నిర్వహించారు. కాగా, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కార్యక్రమంలో పాల్గొని లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్, ప్రజాప్రతినిధులు, పద్మశాలీలు తదితరులు పాల్గొన్నారు.

జనగామ రూరల్: తెలంగాణ ప్రజలకు కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన త్యాగాలు మరవలేనివని ఎనగందుల కృష్ణనేత అన్నారు. గురువారం కొండా లక్ష్మణ్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని 11, 12 వార్డులోని ప్రజలు, పద్మశాలీలు, కార్మికులు ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తిరుమలేష్, సత్యనారాయణ, గణేష్ పాల్గొన్నారు.

జఫర్‌గఢ్: ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ వర్ధంతిని పద్మశాలీ సంఘం మండల అధ్యక్షుడు డాక్టర్ మామిడాల సోమనారాయణ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంఘం నాయకులు ఈరబత్తిని అంజయ్య, లక్ష్మీనారాయణ, విజయ్, యాదగిరి, సోమశేఖర్, ఉపేందర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

అంగడిలో మరిన్ని సదుపాయాలు

పాలకుర్తి టౌన్: నియోజకవర్గ కేంద్రంలో ఉన్న అంగడికి మరిన్ని సదుపాయాలు కల్పిస్తానని రాష్ట్ర పంచాయరాజ్ శాఖ మంత్రి దయాకర్‌రావు అన్నారు. గురువారం అంగడిలో రూ. 20 లక్షల వ్యయంతో చేయనున్న అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎం.డీ.మదార్, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ యాకాంతరావు తదితరులు ఉనారు.

బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు

మల్లంపల్లికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు మంత్రి దయాకర్‌రావు సమక్షంలో టీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించారు. జెడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు, పోశాలు మల్లయ్య ఉన్నారు. అలాగే పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.

బీఆర్‌ఎస్‌తోనే సమగ్రాభివృద్ధి సాధ్యం

దేవరుప్పుల: బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే తెలంగాణ సమగ్రాభివృద్ధి చెందుతుందని పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. గురువారం మండలంలోని దేవుని గుట్ట, దరావత్ తండా, బానోతు తండా, ధర్మాపురానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో మరోసారి బీఆర్‌ఎస్ అఖండ మెజారిటీతో గెలిపించేందుకు పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, ప్రధాన కార్యదర్శి చింత రవి, మండల నాయకులు పల్ల సుందర్‌రామిరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంసింగ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణమూర్తి ఉన్నారు.

చెత్త సేకరణపై అవగాహన ఉండాలి



బచ్చన్నపేట: అవగాహన కల్పిస్తున్న సర్పంచ్‌లు

బచ్చన్నపేట: తడి, పొడి చెత్త సేకరణపై గ్రామస్తులు అవగాహన కలిగి ఉండాలని సర్పంచ్‌లు అన్నారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా తడి, పొడిచెత్తను వేరు చేయడంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. పంచాయతీ కార్యదర్శులు, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

అభినందనీయం

చిల్పూరు: స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు చూపిన ప్రతిభ అభినందనీయమని పాఠశాల హెచ్‌ఎం కేతిడి నర్సింహారెడ్డి అన్నారు. పల్లగుట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్వచ్ఛతపై వ్యాస రచన, ముగ్గుల పోటీలను నిర్వహించారు. కాగా, ప్రతిభ కనబరిచిన వారికి సర్పంచ్ బొట్టు మానస, జీపీ కార్యదర్శి బాబునాయక్ బహుమతులను అందజేశారు. జీడీ ఆనందం, కేసోజు వెంకట్రాజం, ఉపాధ్యాయులు, పీఈటీ పాల్గొన్నారు.

పౌష్టికాహారంపై అవగాహన అవసరం



చిల్పూరు: ప్రతిజ్ఞ చేస్తున్న అంగన్‌వాడీలు

లింగాలఘణపురం: కిశోర బాలికలు పౌష్టిక ఆహారంపై అవగాహన కలిగి ఉండాలని డీడబ్ల్యూఓ జయంతి అన్నారు. పోషణ మాసోత్సవంలో భాగంగా గురువారం నవాబుపేట అంగన్‌వాడీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. కిశోర బాలికలు ఆకు కూరలు, కూరగాయాలు, పండ్లు, చిరుధాన్యాలు తీసుకుంటే రక్తహీనత రాకుండా ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సావిత్రి, ఉపాధ్యాయురాలు సావిత్రి, అంగన్‌వాడీ టీచర్ ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మంథోనిగూడెం అంగన్‌వాడీలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ సత్యనారాయణ, అంగన్‌వాడీ టీచర్ వెంకటలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి ప్రవళిక పాల్గొన్నారు.

సమతుల ఆహారంతో రక్తహీనత నివారణ

రఘునాథపల్లి: కిశోర బాలికలు పోషక విలువలు కలిగిన సమతుల పౌష్టికాహారం తీసుకుంటే రక్తహీనతను నివారించవచ్చని సీడీపీఓ ఫ్లోరెన్స్ సూచించారు. గురువారం మండల పరిధి వెల్ది మోడల్ స్కూల్‌లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వెంకటేష్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

రక్తహీనత నివారణలో శ్రద్ధ తీసుకోవాలి

చిల్పూరు: పిల్లలు, బాలింతలు, గర్భిణుల్లో రక్తహీనత నివారణ విషయంలో అంగన్‌వాడీ టీచర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఐసీడీఎస్ మండల సూపర్‌వైజర్ దూలమ్మ అన్నారు. మండల కేంద్రంలో గురువారం రక్తహీనత నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం జీపీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. జీపీ కార్యదర్శి అజీజ్‌పాషా, నీన, స్వప్న, రేణుక, అరుణ, ఆశలు ఉన్నారు.

పౌష్టికాహారంపై అవగాహన

జఫర్‌గఢ్: పోషకాహార వారోత్సవాల్లో భాగంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా పాఠశాలలో పౌష్టికాహారంపై కిషోర బాలికలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కిశోర బాలికతో ప్రతిజ్ఞ చేయించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ టి.అనిత, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఊరూరా పోషణ మాసోత్సవాలు

దేవరుప్పుల: మండలంలోని నీర్మాల, సింగరాజుపల్లి, కోలుకొండలో పోషణ మాసోత్సవాలు పురస్కరించుకొని ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అక్షరాభ్యాసాలు, అన్నప్రాసనం, సామూహిక సీమంతాలు చేపట్టారు. ఈసందర్భంగా పౌష్టికాహారం ప్రాధాన్యతపై ప్రయోగాత్మక పటాలు వేసి అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు.

సంక్షిప్త సమాచారం

ఓటు హక్కుపై అవగాహన

లింగాలఘణపురం: మండలంలోని కుందారంలో గురువారం ఓటు హక్కుపై జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో సాంస్కృతిక సారధి కళాకారులు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ఓటును డబ్బుకు అమ్ముకోవద్దని, ఎలాంటి ప్రలోభాలకు లొంగవద్దని కళాకారులు ఆట పాటలతో ప్రజలకు వివరించారు. కళాకారులు శంకర్, గణేష్, రత్నం, శ్రీనివాసు పాల్గొన్నారు.

పన్నులు వసూలు చేయాలి

బచ్చన్నపేట: గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు అన్ని రకాల పన్నులను వంద శాతం వసూలు చేయాలని ఎంపీడీఓ రఘురామకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని నాగిరెడ్డిపల్లిలో ఆయన పర్యటించి పల్లెప్రగతి పనులను పరిశీలించి జీపీ రికార్డులను తనిఖీ చేశారు.

సీఎం రిలీఫ్ చెక్కుల పంపిణీ

జనగామ రూరల్: మండలంలోని పెద్దపహాడ్ గ్రామానికి చెందిన అబ్బసాని ఐలయ్య, నిమ్మల భరత్‌కుమార్‌కు సీఎంఆర్‌ఎఫ్ నుంచి మంజూరైన చెక్కును బీఆర్‌ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గుండ్లపల్లి రవి అందజేశారు. దేవేందర్‌రెడ్డి, బండి సిద్దులు, రాజు, కర్నాకర్, సాగర్, భిక్షం, శ్రీనివాస్ ఉన్నారు.

67వ మండలస్థాయి క్రీడా పోటీలు

పాలకుర్తి: జిల్లాలో 67వ క్రీడోత్సవాలు ఈ నెల 29, 30 తేదీల్లో అండర్-14,17 బాల బాలికలకు పోటీలు నిర్వహించనున్నట్లు పీఈటీ శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఫిజికల్ డైరెక్టర్ సుశీల మేడం అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో

బచ్చన్నపేట: ఎస్సీ వర్గీకరణ చేసే వరకు పోరాటం ఆగదని ఎమ్మార్పీఎస్ మండల కో ఇన్‌చార్జ్ కర్రె శ్రీనివాస్ అన్నారు. వర్గీకరణ కోసం చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం నాటికి 7వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా నాయకులు అందరూ మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేసే వరకు పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నాయకులు రాజశేఖర్, రాజు, నర్సింగారావు, అంజయ్య, కుమారస్వామి, జంపయ్య తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులపై వివక్ష తగదు

దేవరుప్పుల: గ్రామ పంచాయతీ కార్మికులపై బీఆర్‌ఎస్ ప్రభుత్వం వివక్షత తగదని సీఐటీయూ మండల అధ్యక్షుడు బస్వ రామచంద్రు అన్నారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన అక్టోబర్ 1 చలో హైదరాబాద్ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. సంఘం ఉపాధ్యక్షుడు గోడిశాల సోమయ్య, కార్యదర్శి ఎడవెల్లి వెంకటరెడ్డి, సభ్యులు కారుపోతుల శంకర్, సైదులు, రమేశ్, పరమేష్, బాబురావు, సోమరాజు, కళమ్మ,ఎల్లయ్య , ప్రతాప్ రామచంద్రు, యాదగిరి, రవి తదితరులు పాల్గొన్నారు.

వలసల నివారణే లక్ష్యం



నర్మెట: పేదల వలసలను నివారించి సుస్థిర ఆస్తుల ఏర్పాటు, పనికి తగిన సమాన వేతనం, యంత్రాల నిషేధం.. ఉపాధి హామీ పథకం ముఖ్య ఉద్దేశమని డీఆర్డీఓ గూడూరు రాంరెడ్డి అన్నారు. ఎంపీపీ తేజావత్ గోవర్దన్ అధ్యక్షతన ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో గురువారం నిర్వహించిన ఉపాధి హామీ 14వ విడత సామాజిక తనిఖీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉపాధి హామీ పథకాన్ని రైతులు, కూలీలు సద్వినియోగం చేసుకునేలా గ్రామ కార్యదర్శులు అవగాహన కల్పిస్తూ రోజ్‌గార్ దివస్ చేట్టాలని సూచించారు. రైతులు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు వినియోగించుకుని వివిధ రకాల పండ్లతోటలు, కూరగాయల సేద్యంతో ఆర్థికంగా ఎదగాలని అన్నారు. ఉపాధిహామీ పనుల్లో అవినీతికి తావులేకుండా పూర్తి చేయాలని చెప్పారు. ఈ సందర్భంగా తనిఖీల నివేదిక చదవి వినిపించారు. జరిగిన అవకతవకలకు గాను రూ.19,454 రికవరీ చేయాలని ఆదేశించారు. ఇదిలా ఉండగా గ్రామాల్లో కోతుల బెడద కారణంగా వాణిజ్య పంటల సాగు కష్టతరంగా మారిందని, వాటి నుంచి రక్షణ కల్పించాలని పలువురు సర్పంచ్‌లు డీఆర్డీఓను కోరారు. జెడ్పీటీసీ మాలోత్ శ్రీనివాస్, వైస్‌ఎంపీపీ మంకెన ఆగిరెడ్డి, అంబుడ్స్‌మెన్ రాజు, అసిస్టెంట్ విజిలెన్స్ మేనేజర్ జి.సంధ్య, ఏపీఓ సీహెచ్.నాగేశ్వర్‌రావు, ఎంపీడీఓ ఎండీ. ఖాజామొహినొద్దీన్, ఎంపీఓ అరవింద్‌చౌదరి, ఏపీఓ బిరుకూరి రమాదేవి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు శివరాజ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

బచ్చన్నపేట: మండలంలోని చిన్నరామన్‌చర్లలో ఇటీవల మృతి చెందిన రామగళ్ల రాజారం కుటుంబ సభ్యులకు సర్పంచ్ ఖలీల్‌బేగమ్‌ఆజామ్ 50 కిలోల బియ్యం, మాజీ సర్పంచ్ పిన్నింటి కావ్యశ్రీబాపురెడ్డి రూ.1,500 ఆర్థికసాయం, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గొల్లపల్లి రమాదేవి బాపురెడ్డి 25 కిలోల బియ్యాన్ని గురువారం అందించారు. అలాగే పడమటికేశ్వాపూర్‌లో బావండ్ల గణేష్ తల్లి మృతి చెందగా గ్రామ బీఆర్‌ఎస్ నాయకులు దహన సంస్కారాలకు రూ.31 వేల ఆర్థిక సాయం అందించారు. యాసరేణి సుస్మిత మృతి చెందగా మృతురాలు కుటుంబ సభ్యులకు రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ చల్ల శ్రీనివాస్‌రెడ్డి రూ.5 వేల నగదు, 25 కిలోల బియ్యాన్ని అందించారు. నంది నిర్మల, నిమ్మ శ్యామ్‌సుందర్ రెడ్డి,ప్రశాంత్, ఎల్లయ్య, నర్సయ్య పాల్గొన్నారు.

బియ్యం అందజేత

తరిగొప్పుల: మండలంలోని అబ్దుల్‌నాగారం గ్రామానికి చెందిన బాషబోయిన గట్టమ్మ, పెద్ది బీరయ్య, బాషబోయిన రాజు ఇటీవల బాధిత కుటుంబసభ్యులను మృతిచెందగా కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితకుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యం అందజేశారు. గ్రామశాఖ అధ్యక్షుడు కావటి సుధాకర్, అర్జుల సంపత్‌రెడ్డి, మూల రాములు, పండుగ సాయిలు, కాసాని గాలయ్య, చింతల బాలకృష్ణ పాల్గొన్నారు.

ఆర్థికసాయం

దేవరుప్పుల: కామారెడ్డి గూడెం గ్రామానికి చెందిన చింత చంద్రయ్య (పాడి రైతు) అకాల మరణం పొందగా విజయ డెయిరీ, పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం కలిసి అంత్యక్రియల ఖర్చులకు రూ.5 వేల ఆర్థికసాయం అందించారు. విజయ డైరీ సూపర్‌వైజర్ నాగరాజు, ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్ మహ్మద్ గులాం రసూల్,వైస్ చైర్మన్ బజ్జురి భిక్షపతి, డైరెక్టర్లు పాల్గొన్నారు.

సమస్యలపై దృష్టి సారించాలని నిరసన

చిల్పూరు: నష్కల్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవాలని గురువారం బీజేపీ నాయకులతో కలిసి గ్రామస్తులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు గంటి ఉపేందర్ యాదవ్, గుంజ రఘుపతి మాట్లాడుతూ రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టిన కాంట్రాక్టర్ నాసిరకంగా పనులు చేయడంతో చిన్న వర్షానికే బ్రిడ్జి కింద నీరు నిండి వాహన చోదకులు అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో మౌలిక వసతులు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. వెంటనే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. యావగోని శ్రీనివాస్, రాకేష్, సాయి, శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

[illegible]

Sd/- Y. CHANDRA RUSHI B.Sc., L.L.B
Advocate & Notary, # 1-2-273, Opp Court, Brundavan Colony
JANGAON Town & Dist. Cell: 9848430926.

బ్యాంకు ఎదుట రైతుల ధర్నా



స్టేషన్‌ఘన్‌పూర్: రైతుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రైతు సంఘం జఫర్‌గడ్ మండల శాఖ ఆధ్వర్యంలో ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలోని బ్యాంకు ఆఫ్ బరోడా (బీఓబీ) ఎదుట గురువారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జఫర్‌గడ్ మండల ప్రధాన కార్యదర్శి నక్క యాకయ్య, సీపీఎం మండల నాయకుడు వడ్లకొండ సుధాకర్ మాట్లాడారు. ఈ మేరకు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని బ్యాంకు మేనేజర్ సాయిచంద్‌కు అందించారు. నాయకులు నాగయ్య, పెద్దరాములు, చిన్నరాములు, యాతం సమ్మయ్య, రాజు, అంజయ్య, ఎల్లయ్య, నర్సయ్య పాల్గొన్నారు.